గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

జైనథ్, సెప్టెంబర్ 17: ఆదిలాబాద్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోని రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు గాను మండలంలోని గూడ సిర్సన్న గ్రామంలో మంగళవారం రూ.7 కోట్లతో చేపట్టి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కట్కం రాందాస్, మాజీ ఎంపీటీసీ తోట రమ రమేశ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోదావరి బ్రిడ్జిపై ట్రాఫిక్ ఆంక్షలు

బాసర, సెప్టెంబర్ 17 : బాసర గోదావరి బ్రిడ్జిపై ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాల నుంచి వినాయకుల విగ్రహాలు పెద్ద మొత్తంలో వచ్చే అవకాశం ఉన్నందున మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం సాయంత్రం వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని, వాహనదారులు గమనించాలన్నారు.

అంబులెన్స్ ఏర్పాటు చేయాలి

కడెం, సెప్టెంబర్ 17: కడెంలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేసేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఇక్కడ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, నాయకులు వాజీద్‌ఖాన్, పడిగెల భూషణం, ముస్కు రాజు, రమేశ్, తిరుపతి, రాజన్న, శ్రీనివాస్, మహేశ్, సుమన్, రాజేశ్, సత్తన్న, కుమార్, ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఫ్రిడ్జ్ దగ్ధం

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 17: నిర్మల్‌లోని బంగల్‌పేట్ మహాలక్ష్మి వాడలోని డబుల్‌బెడ్రూం ఇండ్లలోని గోదావరి ఇంట్లో మంగళవారం షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్‌తో ఫ్రిజ్ దగ్ధమైంది. ఫ్రిజ్‌లోని వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ.20 వేల ఆస్తినష్టం సంభవించిందని కుటుంబీకులు తెలిపారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

బోథ్, సెప్టెంబర్ 17: ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. మండలంలోని సాకేర గ్రామానికి చెందిన జాదవ్ భరత్ ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ఆయన పరామర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా బొర్రన్న మాట్లాడుతూ పంట సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై రైతు జాదవ్ భరత్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ప్రతి రైతుకు నెలసరి ఆదాయం రూ.15 వేలు వచ్చే విధంగా ఆకు కూరలు, కూరగాయల సాగుతో పాటు ఇతర పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. ఆయన వెంట రైతులు తులసీరాం, తుకారాం, రాహుల్ ఉన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళం

బోథ్, సెప్టెంబర్ 17 : సొనాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యుడు జీవీ రమణ సౌండ్ సిస్టం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుంటాల: కల్లూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న అఖిల పక్షం నాయకులు



కడెం: పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేశానికే ఐకాన్‌గా తెలంగాణ సచివాలయం

- తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిపాదిత స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడంపై ఆగ్రహం
- రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు



ఖానాపూర్: తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖానాపూర్, సెప్టెంబర్ 17 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో నిర్మించిన సచివాలయం దేశానికే ఐకాన్‌గా నిలిచిందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేయాల్సిన స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఖానాపూర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. సచివాయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థానంలో రాజకీయ దురుద్దేశంతో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడం సరికాదని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల మనోభావాలను అవమానపరిచే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు వస్తాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు రాజగంగన్న, గౌరికర్ రాజు, నారాయణ, ప్రదీప్, వాల్‌సింగ్, శ్రావణ్, సుమన్, మహిపాల్, దివాకర్, తిరుమల్, రాజన్న, గోపాల్ పాల్గొన్నారు.

కడెం, సెప్టెంబర్ 17 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు. ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ ఆదేశాల మేరకు మంగళవారం కడెంలో తెలంగాణతల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు రఫీక్‌మొహమ్మద్, నాయకులు కానూరి సతీశ్, స్టీఫెన్, ఎండీ గౌసొద్దీన్, పంజాల రామాగౌడ్, కోల గంగన్న, వేణుగోపాల్‌నాయక్, నాగన్న, ఆకుల రమేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల, సెప్టెంబర్ 17 : అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో కల్లూరులో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వెంటనే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధశరథ్ పెంటవార్, బీజేపీ మండలాధ్యక్షుడు నర్సయ్య, బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు విరేకర్ దత్తు, నాయకులు లక్ష్మణ్ పటేల్, రజనీకాంత్, వంశీ కృష్ణ, రాకేశ్, దిగంబర్ పటేల్, చౌహాన్ సాయి, తదితరులు పాల్గొన్నారు.



పెంబి: తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెంబి, సెప్టెంబర్ 17: సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు నిరసనగా పెంబిలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, నాయకులు గాండ్ల శంకర్, సుతారి మహేందర్, నరేందర్, రాజేందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి

బోథ్/ఉట్నూర్/భైంసా/కుంటాల/ఖానాపూర్‌టౌన్/దస్తురాబాద్, సెప్టెంబర్ 17: ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా మంగళవారం విశ్వకర్మ జయంతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోథ్, కుంటాల, ఖానాపూర్, దస్తురాబాద్‌లో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవంతుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఉట్నూర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ప్రత్యేక పూజలు చేశారు. భైంసాలోని సంతోషిమాత ఆలయం వద్ద స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పూజలు చేశారు.



బోథ్: పూజ చేస్తున్న విశ్వకర్మ సంఘం నాయకులు

బంగారం చోరీ

ఉట్నూర్, సెప్టెంబర్17: ఉట్నూర్‌లో మంగళవారం 3 తులాల బంగారం చోరీ జరిగింది. ఎస్ఐ మనోహర్ వివరాల ప్రకారం.. ఐటీడీఏ క్వార్టర్‌లో నివాసముంటున్న దినసరి ఉద్యోగి జైపాల్ అనారోగ్యంగా ఉండడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందేందుకు భార్యతో కలిసి వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో ఇంటిని పరిశీలించారు. బీరువాలో ఉన్న మూడు తులాల బంగారం కనబడక పోవడంతో పాటు ఇంట్లో సామగ్రి చెల్లాచెదురుగా పడేసి ఉన్నాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో జిల్లా కేంద్రంలోని డాగ్‌స్క్వాడ్ రప్పించి పరిశీలించారు. జైపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

లిబరేషన్ డే ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం

ఎదులాపురం, సెప్టెంబర్ 17 : ఆదిలాబాద్‌లోని ఆర్ట్స్, కామర్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ లిబరేషన్ డే ఫొటో ఎగ్జిబిషన్‌ను మంగళవారం ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ), కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుంది అన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బీ ధర్మనాయక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్ అండ్ కామర్స్) ప్రిన్సిపాల్ డాక్టర్ డా.అతీక్ బేగం, వైస్ ప్రిన్సిపాల్ రఘు గణపతి, 32 (టీ) బెటాలియన్ ఎన్‌సీసీ కమాండెంట్ కల్నల్ వికాస్, ఆకాశవాణి ప్రోగ్రాం హెడ్ రామేశ్వర్ రావు, హెడ్ పోస్ట్ మాస్టర్ కే ఉత్తమ్ కుమార్, సీబీసీ ఏపీఏ రషీద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బేలలో పోలీసుల ఇష్టారాజ్యం

బేల, సెప్టెంబర్ 17 : బేలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు, పేకాట, గుట్కా, అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆడె శంకర్ ఆరోపించారు. మంగళవారం బేలలోని కుమ్రం భీం విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో అక్రమ ఇసుక, 24 గంటలు బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తున్న సంబంధిత పోలీసు అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇలా పక్షపాత ధోరణిలో వ్యవహరిస్తున్న ఎస్సైపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

భైంసా, సెప్టెంబర్ 17: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం భైంసాలోని నర్సింహ కల్యాణ మండపంలో ఆర్యజనని, ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గర్భిణులకు మల్టీ గ్రేయిన్ పోషకాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యజనని ట్రస్ట్ చైర్మన్ అనుపమ శశిధర్ రెడ్డి, న్యూట్రిషన్ నిహారిక, యోగా శిక్షకురాలు అనంత లక్ష్మి, పతాంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షురాలు శోభా మందాని, ఐసీడీఎస్ సీడీపీవో రాజశ్రీ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బాసర ఆర్జీయూకేటీ లడ్డూ వేలం రూ. 78,999

బాసర, సెప్టెంబరు 17 : బాసర ఆర్జీయూకేటీలోని 1 బీఆర్ గణేశ్ ఉత్సవ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని లడ్డును కిర్గుల్(బీ) గ్రామానికి చెందిన బోలిపెల్లి సంధ్య-ప్రవీణ్‌రెడ్డి దంపతులు రూ. 78,999లకు దక్కించుకున్నట్లు కమిటీ చైర్మన్ చందన్ కుమార్ తెలిపారు.

పాఠశాల సమస్యను పరిష్కరించిన ఎంపీడీవో

లక్ష్మణచాంద, సెప్టెంబర్ 17: మునిపెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ కంపౌండ్‌వాల్ ఇటీవల కూలిపోయింది. పాఠశాలలోకి పశువులు రావడంతో విద్యార్థులకు ఇబ్బంది ఏర్పడుతుంది. పాఠశాల సమస్యను స్థానికులు ఎంపీడీవో రాధికకు తెలిపారు. దాంతో వెంటనే స్పందించిన ఎంపీడీవో కూలిన కంపౌండ్ వాల్ స్థానంలో ఇనుపకంచెను ఏర్పాటు చేశారు. త్వరలో నిధులు మంజూరు చేయించి పాఠశాలకు నూతన గోడ నిర్మిస్తామని ఎంపీడవో గ్రామస్తులకు హామీ ఇచ్చారు. పాఠశాల సమస్యపై వెంటనే స్పందించిన ఎంపీడీవో రాధికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

CHANGE OF NAME
R.N.I. No. TELMUL/2016/73158
HSE No. 1051/2023-2025.
I, PERAKA DEVAMMA W/o. PERAKA SHANKARAIAH, Housewife, shall henceforth be known as PERAKA DEVIKA.
Naspur 20-08-2024
PERAKA DEVAMMA

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన జవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, కరీంనగర్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 17 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి హోదాలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకు ముందు మహానీయుల చిత్రపటాలకు పూజలు చేశారు. అలాగే కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, జడ్పీ సీఈవో గోపిడి జితేందర్ రెడ్డి, డీపీఆర్వో తిరుమల, అధికారులు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 17: నిర్మల్‌లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జానకి షర్మిల మొదటగా పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ జెండాను ఎగురవేశారు. జడ్పీ కార్యాలయంలో కలెక్టర్ అభిలాష అభివన్ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక గాజులపేట్ కాలనీలోని ఎమెల్యే నివాసంలో బీజేపీ సభాపక్ష నేత, ఎమెల్యే మహేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు.

జైనథ్/బేల/బోథ్/ఇచ్చోడ/భీంపూర్/తలమడుగు/ఇంద్రవెల్లి/నార్నూర్, సెప్టెంబర్ 17 : ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్, బేల, బోథ్, ఇచ్చోడ, భీంపూర్, తలమడుగు, ఇంద్రవెల్లి, నార్నూర్ మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, పార్టీల నాయకులు పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఉట్నూర్, సెప్టెంబర్ 17: ఉట్నూర్ ఐటీడీఏ ప్రాంగణంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాతో కలిసి జెండాను ఎగురవేశారు.

నిర్మల్‌చైన్‌గేట్/సోన్/లక్ష్మణచాంద/భైంసా/కుంటాల/ముథోల్/కుభీర్/కడెం/దస్తురాబాద్/పెంబి, సెప్టెంబర్ 17: నిర్మల్ జిల్లాలోని సోన్, లక్ష్మణచాంద, భైంసా, కుంటాల, ముథోల్, కుభీర్, కడెం, దస్తురాబాద్, పెంబి మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాల, పాఠశాలల్లో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేకాధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎదులాపురం: జెండా ఎగురవేస్తున్న కలెక్టర్, జడ్పీ ప్రత్యేకాధికారి రాజర్షి షా

ఉట్నూర్: జెండా వందనం చేస్తున్న ఐటీడీఏ పీవో, ఎమ్మెల్యే

బొజ్జు తారకం వర్ధంతి

లక్ష్మణచాంద, సెప్టెంబర్ 17: దళిత ఉద్యమనేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయవాది బొజ్జు తారకం వర్ధంతిని మండలంలో నిర్వహించారు. పీచర గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ మండల కన్వీనర్ మొట్టు ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సందర్శనలో ఆర్జీయూకేటీ విద్యార్థులు

బాసర, సెప్టెంబరు 17 : బాసర ఆర్జీయూకేటీలో విద్యార్థులు మంగళవారం పారిశ్రామిక సందర్శనకు వెళ్లినట్లు హెచ్ఓడీ కిరణ్ తెలిపారు. మెదక్ జిల్లా చేగుంట ప్రాంతంలో గల రాధా స్మెల్టర్ పరిశ్రమను సందర్శించారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను క్షేత్ర పర్యటన ద్వారా తెలుసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు పొందుతారనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు

ఆదిలాబాద్‌లో శోభాయాత్రలో నృత్యం చేస్తున్న గుస్సాడీ బృందం

ఆదిలాబాద్‌లో వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

దస్తురాబాద్ : నృత్యాలు చేస్తున్న యువకులు

గణపయ్యా.. వెళ్లి రావయ్యా

తానూర్/కుభీర్/ఖానాపూర్/దస్తురాబాద్/నార్నూర్, సెప్టెంబర్ 17 : నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోసి, బెల్‌తరోడ, మాలింగి, బోండ్రట్, బామ్ని, కుభీర్‌తో పాటు పల్సి, సిర్పెల్లి(హెచ్), నిగ్వ, పాలజ్ గ్రామాల్లో, ఖానాపూర్, దస్తురాబాద్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు నార్నూర్‌లో వినాయక నిమజ్జనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. 11 రోజులుగా విశేష పూజలందుకున్న గణనాథులను భక్తులు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. చిన్నారులు, యువకులు గణనాథులను ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. కుభీర్‌లో శ్రీ విఠలేశ్వరాలయంలో పాండురంగడిని దర్శించుకున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ పెంటాజీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, పుప్పాల పీరాజీ, ప్రజాప్రతినిధులతో కలిసి సార్వజనిక్ కర్రవినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. విఠలేశ్వరాలయంలో కర్రవినాయకుడి చేతిలోని లడ్డును రూ.60వేలకు పండరి దక్కించుకున్నాడు. పాలజ్‌లోని వరసిద్ధి కర్రవినాయకుడి లడ్డును కుంటాల మండలం ఓల గ్రామానికి చెందిన భక్తుడు డాక్టర్ నాళం శశికాంత్ రూ.1.26లక్షలకు దక్కించుకున్నాడు.

కుభీర్ : కర్రగణేశుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

21న రాష్ట్ర బంద్‌కు పిలుపు

సమావేశంలో పాల్గొన్న ఆదివాసీ గిరిజనులు, ఆదివాసీ పెద్దలు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 17 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ ఘటన నేపథ్యంలో ఈ నెల 21న తెలంగాణ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చి, 23న రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏల వద్ద శాంతియుతంగా ధర్నాలు, 26న కలెక్టర్లు, ఎస్పీ కార్యాలయాల వద్ద శాంతియుతంగా ధర్నాలు నిర్వహిస్తామని గిరిజన పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ రాయిసెంటర్ సార్‌మేడిలు, ఆదివాసీ ఐక్య వేదిక సభలో ఆదివాసీ గిరిజన పెద్దల సమక్షంలో తీర్మానం చేశారు. మంగళవారం కేస్లాపూర్ నాగోబా దర్బార్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో పలువురు ఆదివాసీ గిరిజన పెద్దలు మాట్లాడారు. నిందితుడికి ప్రభుత్వం పాస్ట్ ట్రాక్ట్ కోర్టు ద్వారా విచారించి వెంటనే ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 30న పర్యటించాలని కోరారు. ఏజెన్సీలో 1950 తర్వాత వచ్చిన వలస ముస్లింలను జైనూర్ ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు.

ఆదివాసీ పెద్దలను సీఎంతో కల్పించే బాధ్యత నాది..

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఆదివాసీ అన్ని సంఘాలకు రాయిసెంటర్ వ్యవస్థ నాయకత్వం వహించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని కేస్లాపూర్ నాగోబా దర్బార్‌హాల్ రాయిసెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ముందుగా నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డితో ఆదివాసీ సంఘాలను కల్పించే బాధ్యత తనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకున్న వ్యక్తి మృతి

ఉట్నూర్, సెప్టెంబర్ 17:మద్యం తాగిన మైకంలో పెట్రోల్ పోసుకున్న యువకుడు మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ మనోహర్ వివరాల ప్రకారం. .ఉట్నూర్‌లోని మొమిన్‌పుర కాలనీకి చెందిన పైడిపెల్లి మల్లేశ్(30) కూలీ పని చేస్తూ జీవిస్తున్నారు. ఈ నెల 13న మద్యం తాగిన మైకంలో పెట్రోల్ పోసుకుని నిప్పంటించున్నాడు. ఈ విషయాన్ని గ్రహించిన స్థానికులు ఉట్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్కడి నుంచి రిమ్స్ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ మనోహర్ తెలిపారు. మల్లేశ్ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తొలి